విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

వ్యవసాయం, అనుబంధరంగాల అభ్యున్నతికి అన్ని విధాలా తోడ్పాటు

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వ్యవసాయం, అనుబంధ రంగాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పునరుద్ఘాటించారు. తోటపల్లి గూడూరు మండలం మండపం గ్రామ పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఏమైనా సమస్యలు ఉన్నాయని ఆరా తీశారు. అనంతరం చంద్రశేఖర పురం గ్రామంలో 33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా తో మాట్లాడుతూ తోటపల్లి గూడూరు మండలంలో రొయ్యల గుంటలు అధికంగా ఉంటాయని, ఆక్వాకు సంబంధించి సన్న, చిన్న కారు రైతులకు లో వోల్టేజీ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు రూ. 2.80 కోట్లతో 33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు చెప్పారు. ఆక్వా రైతులకు ఒక యూనిట్ విద్యుత్ సబ్సిడీపై రూ. 1.50 కే అందిస్తున్నట్లు చెప్పారు. ఈ ఫిష్ సర్వే ఆధారంగా అర్హులైన రైతులందరికీ విద్యుత్ రాయితీ అందిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు అన్ని విధాలుగా రాయితీలు ప్రకటిస్తూ రైతులకు ముఖ్యమంత్రి అండగా నిలుస్తున్నారన్నారు. గ్రామాలకు సంబంధించి అన్ని సమస్యలను పరిష్కరించాలనే ప్రధాన అజెండాతో పనిచేస్తున్నామని, ప్రజలు కోరుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జడ్పిటీసి శేషమ్మ, విద్యుత్‌శాఖ ఎస్ఈ వెంకట సుబ్బయ్య, ఎంపీడీవో హేమలత, తహశీల్దార్ శివయ్య, విద్యుత్ శాఖ అధికారులు జయ కృష్ణారెడ్డి, శ్రీధర్, సునీల్, వై శ్రీనివాసరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

గంజాయి ముఠా అరెస్ట్

విశాలాంధ్ర - కావలి : గంజాయి ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మొత్తం ఆరు గురు ముఠా సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 18 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భం గా ఆదివారం కావలి డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో డిఎస్పీ వెంకట రమణ మాట్లాడుతూ విశాఖ మన్యం సీలేరుకు చెందిన వ్యక్తి నుండి ముఠా సభ్యులు గంజాయి కొనుగోలు చేస్తున్నారని తెలిపా రు. వీరు ముఠాగా ఏర్పడి వివిధ గ్రామాల్లో గంజాయి విక్ర యం చేస్తున్నారన్నారు. గంజాయి చైన్ లింకును ఛేదించ డంలో చాకచక్యంగా వ్యవహరించిన కలిగిరి సీఐ సాంబశివరావు, కొండాపురం ఎస్ఐ ఖాజావలిని డిఎస్పీ ఈ సందర్భంగా ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంటూరి రాజేష్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - నెల్లూరు: ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా కరేడు గ్రామం టిడిపి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి కేక్ కటింగ్ చేసి కరేడు పంచాయతీ స్థాయిలో 2023 సంవత్సరంలో 10వ తరగతి లో ఉత్తీర్ణులై 500పై మార్కులు వచ్చిన వారందరిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంటూరి రాజేష్ సోదరుడు రమేష్, టిడిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కావలి ఘటనపై బిజెపి నిరసన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కావలి ఘటనపై స్పందించిన బిజెపి నాయకులు నెల్లూరులో భారీ నిరసన తెలిపారు. ఇప్పటికే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ నేతలు పవన్ కళ్యాణ్ స్పందించారు. ఎట్టకేలకు రేపు నగరంలో నిరసన తెలపాలని బిజెపి అనుబంధ సంఘాల కార్యకర్తలు నాయకులు ఆధ్వర్యంలో కావలి డిఎస్పి పై చర్యలు తీసుకోవాలంటూ భారీ ప్రదర్శన ఉంటుంద'ని సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఓబిసి మోర్చా కీలక పాత్ర పోషిస్తున్న మొగరాల సురేష్ పై కావలి డి.ఎస్.పి చర్యలపై ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీలు, సామాజిక కార్యకర్తలు. పలువురు ప్రముఖులు స్పందించారు. ఈ అంశంపై బిజెపి అగ్ర నేతలు కూడా విస్మయం వ్యక్తపరిచి తమ ట్విట్టర్ ఖాతాల్లో సురేష్‌ను డీఎస్పీ కాళ్ల మధ్యలో నలుపుతున్న దృశ్యం పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్టీలోని వివిధ అనుబంధ సంఘాల కార్యకర్తల్లో ఒక్కసారిగా అసహనం కలిగింది. అయితే రాష్ట్ర కేంద్ర నాయకత్వం నుంచి వచ్చే స్పందన కోసం ఎదురుచూసినట్లు సమాచారం. మొత్తం మీద రాష్ట్ర వ్యాప్తంగానే కాక జాతీయ స్థాయిలో ఈ వీడియో వైరల్ కావడంతో బిజేపీలోని జాతీయ స్థాయిలో వివిధ హోదాలో ఉన్న అందరూ స్పందించారు.

ఎంఎల్‌సిగా మేరిగ మురళీధర్

ప్రమాణం స్వీకారానికి బయలుదేరిన మండల నాయకులు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు స్థానికులు వైఎసీపీ స్థానిక సంస్థల ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎంఎల్‌సి గా ఏకగ్రీవంగా ఎన్నికైన మేరిగ మురళీధర్ సోమవారం అమరా వతిలో ఎంఎల్‌సి గా ప్రమాణం చేస్తున్న సందర్భంగా రాపూరు నుండి మండల నాయకులు, బంధుమిత్రులు, అదివారం రాపూరు మండల జెసిఎస్ ఇంచార్జీ డిఎల్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు కలపాటి మధుసూదన రెడ్డి, కెతుసుబ్బారెడ్డి, డమ్మాయి రమణయ్య, దాసరి రమణ య్య, వరబాబు, ఇస్కా రమణయ్య, తదితర నాయకులు, బంధువులు మురళీధర్ ప్రమాణం స్వీకారానికి బయలు దేరారు.

ఆంజనేయ స్వామి ఆలయంను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా వలేటివారిపాలెం ఆంజనేయ స్వామి దేవస్థానం ను దర్శించుకొని పూజలు నిర్వహించారు .అనంతరం వలేటివారిపాలెం గ్రామస్తులు భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన తో పాటు వలేటివారిపాలెం గ్రామస్తులు మరియు గుత్తా కొండయ్య, గుత్తా నాగమోహన్, ఆంజనేయులు, యనమల మహేష్ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన మాలేపాటి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం అంబరాన్నంటాయి. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రాంగణంలో టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా ట్రంకు రోడ్డులోని నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి అనే నినాదాలు చేశారు. భారీ సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణుల ఆనందోత్సవాల మధ్య సుబ్బానాయుడు భారీ కేకును కత్తిరించి వచ్చిన వారందరికీ తీపి చేశారు. మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో పార్టీ శ్రేణుల కరతాళ ధ్వనులతో పార్టీ కార్యాలయ ప్రాంగణం మారుమోగింది. అధిక సంఖ్యలో వచ్చిన అభిమానులు ఆయన నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో వెలుగొందాలని ఆశీర్వదించారు. పూలమాలలతో, దుశ్శాలువాలతో, గజమాలతో, కేకులతో టిడిపి శ్రేణులు పండగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడుతూ తాను ఈ స్థాయికి రావడానికి ఎన్టీఆర్ కారణమని ఆ తరువాత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, బీద రవిచంద్ర సారథ్యంలో నడవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని పేర్కొన్నారు. బీద రవిచంద్ర, మాలేపాటి అనే పేర్లు మాత్రమే వేరని మనసులు ఒక్కటేనని సభాముఖంగా తెలిపారు. ఈసారి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి వంశాభిమానులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

వైభవంగా అభయాంజనేయ స్వామి జయంతి

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మేజర్ పంచాయతీ లోని మద్దు లో మడుగు వద్ద వెలసిన మహావిష్ణువు, అయ్యప్ప స్వాముల దేవాలయ ప్రాంగణంలో 30 అడుగుల అభయాంజ నేయ స్వామి జయంతి వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. విగ్రహం నిర్మాణ దాత సంకురాత్రి ఆంజనేయనాయుడు ఆధ్వర్యంలో మహావిష్ణువు, అయ్యప్ప స్వామి సేవా సమాజ కమిటీ పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా విగ్రహా నిర్మాణదాత, సంకు రాత్రి ఆంజనేయ నాయుడు కుటుంబ సమేతంగా అభయాంజనే య స్వామి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం 6గంటలకు అభిషేకాలు, విశేష పూజలు, సాయంత్రం 6 గంటలకు (30 అడుగుల ఎత్తువున్న) శ్రీ అభయాం జనేయ స్వామి వారి విగ్రహానికి పాలతో,సుగంధ ద్రవ్యాలతో వి విధ రకాలైన పుష్పాలతో, అభి షేకాలు అత్యంత వైభవంగా ప్రధాన అర్చకులు పండితులు, కూరపాటి హరికిషన్ శర్మ, రాపూరు శివాలయం పూజారి పండితులు శ్రీరామనా ధేశ్వర శర్మ అధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వీక్షించి నేత్రానందగా అభయాంజనేయ స్వామి అభిషేకాలను దర్శించు కున్నారు. అనంతరం రాత్రి 7గంటలకు అన్నదానం నిర్వహించారు. రాత్రి 9 గంటల నుండి చెక్క భజనలు, చిన్నారులు చెక్కభజనలో, కులుకు భజనలు నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా ఇవ్వాలి: లోక్‌సత్తా

విశాలాంధ్ర- లింగసముద్రం: రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తానన్న ప్రత్యేక హోదాను కల్పించి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేయాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండా రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఇస్తానన్న హామీలను విశాఖ రైల్వే జోన్‌ను వెంటనే మంజూరు చేసి విభజన సందర్భంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఆంధ్రరాష్ట్ర అన్నపూర్ణ అయిన పోలవరం ప్రాజెక్టుకు భారీగా నిధులు మంజూరు చేసి త్వరిత గతిన పూర్తి చేయించి సాగునీరు, తాగునీరు అందించి రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా చేయాలని కోరారు. వైసిపి పార్లమెంట్ సభ్యులు, టీడీపీ పార్లమెంట్ సభ్యులు, జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసి విభజన సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేయాలని కోరారు.

వైసిపి పతనం ఖాయం: టిడిపి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 'బటన్లు నొక్కగానే ప్రజల తలరాతలు మారిపోతాయా ?ఇసుక, గ్రావెల్ ను పందికొక్కుల్లా దోచుకుతింటున్నారు...టిడిపి విజయాన్ని ఎవరూ ఆపలేరు..' అని ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ప్రజలను సైకోలా పట్టిపీడిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ఇంటి దారి చూపిస్తామని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా, కందుకూరు మండలంలోని కొండముడుసుపాలెం గ్రామంలో పార్టీ నేతలతో కలిసి ఆదివారం సాయంత్రం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి చేతకాని పరిపాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగానాగేశ్వరరావుమాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అని ప్రజలు నమ్మి ఓటేస్తే, అన్ని వర్గాల ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాడని విమర్శించారు. అప్పులు తెచ్చి, బటన్ నొక్కి ఖాతాలో వేయడాన్ని పాలన అంటారా అని ప్రశ్నించారు. ఇంత దుర్మార్గమైన పరిపాలన ఎప్పుడూ చూడలేదని, జగన్కు ఎందుకు ఓటు వేశామా అని వైసిపి కార్యకర్తలే కుమిలిపోతున్నారని అన్నారు. టిడిపి పాలనలో నారా చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాల, పేద మధ్యతరగతి ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలన కేవలం సంక్షేమ పథకాలకే పరిమితమైందని, ఈ నాలుగేళ్లలో ప్రజలకు ఉపయోగపడే ఒక్క మంచి పని అయినా చేశారా ? అని వైసీపీ నేతలు ఆత్మ పరిశీలన చేసుకో వాలన్నారు. వైసీపీ నేతలు ఇసుక, గ్రావెల్ ను ఇష్టం వచ్చినట్లు తవ్వుకొని అమ్ముకుంటున్నారని నాగేశ్వరరావు మండిపడ్డారు. వైసిపి పాలనలో ఉద్యోగాలు లేవని, గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు యువతను బానిసలుగా చేశారన్నారు. పిచ్చి బ్రాండ్లు అమ్ముతూ ప్రజల ప్రాణాలు తీస్తున్నారని, చివరకు ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని దుస్థితికి తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కారణంగానే రాష్ట్రంలో గడపగడపకు తిరుగుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలను ప్రజలు తరిమికొడుతున్నారని నాగేశ్వరరావు తెలిపారు. అయినా వైసీపీ నేతలకు బుద్ధి రావడం లేదని, రాబోయే ఎన్నికల్లో ప్రజల సత్తా చూపిస్తారని అన్నారు. కొండముడుసు పాలెం చెరువు విషయంలో వైసీపీ నేతలు ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారని మండి పడ్డారు. ఎమ్మెల్యే ముఖ్య అనుచరులుగా చెప్పుకుంటున్న నేతలే ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు తాము ఎదుర్కొం టున్న సమస్యలను నాగేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. ఈసారి రాబోయేది ఖచ్చితంగా తెలుగుదేశం ప్రభుత్వమేనని, అధికారంలోకి రాగానే సమస్యలన్నీ పరిష్కరిస్తారని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. మరోసారి జగన్ మోహన్ రెడ్డి మాయలో పడకుండా రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలిని నాగేశ్వరావు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాదాల రవికుమార్, సర్పంచ్ తుమ్మా కోటేశ్వరమ్మ, మాజీ సర్పంచ్ తోకల కోటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ గొంది నర్సింగరావు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్, పార్టీ నాయకులు కుక్కపల్లి రాములు, మాదాల గోవర్ధన్, పొడపాటి నరసింహారావు, ఇంటూరి శంకర్, సాదినేని సింగారావు, ఇంటూరి మోహన్, గొంది మాల్యాద్రి, కలవకూరి మాల్యాద్రి, కలవకూరి మాలకొండయ్య, బొద్దులూరి గంగారావు, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షుడు నాదెండ్ల వెంకట సుబ్బారావు, మండల తెలుగుయువత అధ్యక్షుడు రావుల రవి, రాష్ట్ర కమిటీ నాయకులు చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, పార్లమెంట్ కమిటీ నాయకురాలు బత్తిన ఆదెమ్మ, నియోజకవర్గ ఐటీడీపీ కోఆర్డినేటర్ షేక్ మున్నా, నియోజవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు షేక్ శతాక్షి, పార్టీ నాయకులు వడ్డేళ్ల రవిచంద్ర, షేక్ సలాం, చుండూరి శ్రీను, పొన్నగంటి వెంకట్రావు, పట్టణ మహిళా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, పొడపాటి రాధ, కంసాని మయూరి, ముప్పరాజు హారిక, రసూల్ బి, మల్లవరపు సీత, శ్రీదేవి, మండలంలోని పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వేగవంతమైన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు

విశాలాంధ్ర- జలదంకి: మండల కేంద్రమైన జలదంకి వద్ద బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంత మయ్యాయి. కావలి నుంచి ఉదయగిరి వరకు ఉన్న రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా నిర్మాణం చేయటానికి ప్రభుత్వం స్వీకారం చుట్టింది. ఈ క్రమంలో జలదంకి మండల పరిధిలోని 14వ మైలు వద్ద నుంచి చిన్నక్రాక వరకు దాదాపుగా రోడ్డు నిర్మాణం పూర్తయింది. చిన్న క్రాక నుంచి రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఆరు నెలల కాలంలో జలదంకి బైపాస్ కు అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తవడం, భూ సేకరణలో భూములు కోల్పోయిన రైతన్నలకు నగదు అందించారు. చిప్పలేరు వాగుకు కమ్మపాలెం సమీపంలో బ్రిడ్జి నిర్మాణం జరగాల్సి ఉంది.

రైతన్నలకు వారం రోజులలోనే ధాన్యం నగదు

విశాలాంధ్ర- జలదంకి: ఆర్‌బీకేల ద్వారా రైతన్నల వద్ద నుంచి సేకరించిన ధాన్యానికి వారం రోజులలోనే రైతన్నల ఖాతాలలోకి నగదు జమ అయింది. కమ్మవారిపాలెం బ్రాహ్మణ క్రాక తదితర పంచాయతీల పరిధిలో ధాన్యం సేకరణ చేసింది. ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజులలో రైతుల ఖాతాలోకి నగదు జమ అవుతుంది అధికారులు చెబుతున్నా ముందుగానే జమ కావడం పట్ల రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భక్తులతో కిటకిటలాడిన పెంచలకోన

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని పెంచలకోన క్షేత్రంలో స్వయంభువుగా వెలసిన పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి2023 వార్షిక బ్రహ్మోత్సవాల అనంతరం మొదటి శనివారం సందర్భంగా స్వామి వారి దర్శనార్థం బ్రహ్మోత్సవాలను తలపించే విధంగా పోటెత్తిన భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారని పాలక వర్గ చైర్మన్ చెన్నుతిరుపాల్ రెడ్డి, ఆలయ అసిస్టెంట్ కమినర్, కార్యనిర్వహణ అధికారి జనార్ధనరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ స్వామి వారికి ఉదయం 4 గంటలకు అభిషేకం, 10.30 గంటలకు కళ్యాణోత్సవం, సాయంత్రం 5.30 గంటలకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహస్వామికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధాన అర్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛారణ లతో మంగళ వాయిద్యాలతో, గిరిజనుల వాయిదాల్య నడుమ సహస్ర దీపాలంకరణ సేవ (ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించారని తెలిపారు. భక్తుల ఎలాంటి లోటు పాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా, అన్నదానం తదితర కార్యక్ర మాలలో సహయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు.

మీడియాకు ఎంత చేసినా తక్కువే

- అండగా నిలిచేందుకు కృషి చేస్తా : వైసిపి యువనేత కిరణ్ రెడ్డి

విశాలాంధ్ర-మనుబోలు: మీడియా ప్రతినిధులకు ఎంత చేసినా తక్కువేనని మనుబోలు మండలం అక్కంపేట వైసీపీ యువనేత మాజీ సర్పంచ్ నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నెల్లూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా మహాసభలకు తనను ఆహ్వానించిన మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. మీడియా మిత్రులు ఎంతో విజ్ఞానవంతులై ఉపాధి అవకాశాలు లేక మీడియాని ఉపాధిగా ఎంచుకొని ప్రజాస్వామ్య పరిరక్షణలో నాలుగవ స్తంభం వంటిది మీడియా, అటువంటి మీడియా ప్రతినిధులకు మనం ఎంత చేసినా తక్కువే అన్నారు. సమాజంలో మంచి చెడులను వివరించడంలో, ప్రజలను జాగృతం చేసి సమాజాన్ని కాపాడే ఒక మూల స్తంభంగా నేడు మీడియా ప్రత్యేక పాత్ర పోషిస్తోందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. అభివృద్ధి కోసం వెచ్చించిన రాష్ట్ర బడ్జెట్లో ఒక శాతం నిధులను జర్నలిస్టు సోదరుల అభివృద్ధి కోసం ఉపయోగపడే విధంగా జర్నలిస్ట్ డెవలప్మెంట్ ఫండ్‌ను ఏర్పరిచి జర్నలిస్టులకు సంబంధించిన హెల్త్ ఇన్సూరెన్స్ , యాక్సిడెంట్ ఇన్సూరెన్స్, లేదా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా ఆదుకునే విధంగా ఆ జర్నలిస్ట్ డెవలప్మెంట్ ఫండ్ ని ఉపయో గించాలని ప్రభుత్వానికి విన్నవించారు. తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన నెల్లూరు జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రసిడెంట్ వెంకటేశ్వర్లుకి, ఇతర సభ్యులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపు తున్నానన్నారు. ఈ జర్నలిస్టుల సమావేశంలో జర్నలిస్టు సోదరులకు నా వంతు సహాయంగా దాదాపు లక్ష 35 వేల రూపాయలతో మీడియా సోదరులందరికీ కానుకలు అందజేసినందుకు చాలా సంతోషంగా ఉందని తెలుపుకుంటున్నానన్నారు.

సింహ వాహనంపై కామాక్షితాయి

విశాలాంధ్ర- నెల్లూరు: బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసిన మల్లికార్జున స్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం సింహ వాహనంపై స్వామి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం తిరుచ్చి ఉత్సవం జరిగింది. గణపతి పూజ పుణ్యాహవాచనం కలిశారాధన స్వామి వారికి మహా న్యాసం పూర్వక రుద్రాభిషేకాలు జరిపించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి అమ్మవార్లను సింహం వాహనంపై ఉంచి రకరకాల పూలతో అలంకరించారు. అనంతరం గ్రామంలోని పుర వీధులను మేళ తాళాలతో వేద మంత్రాలు మధ్య గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిపించారు. బ్రహ్మోత్సవాలు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవ కుండా ఆలయ ఈవో డబ్బు గుంట వెంకటేశ్వర్లు, ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు పర్యవేక్షించి వచ్చిన భక్తులకు ప్రసాదాలు, అన్నదానం నిర్వహిం చారు. బ్రహ్మోత్సవాలలో విద్యుత్ దీపాలంకరణలు భక్తులను కనువిందు చేశాయి . బ్రహ్మోత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పుష్పాలంకరణ నిర్వహించారు.

భక్తి శ్రద్ధలతో హనుమజ్జయంతి

విశాలాంధ్ర- జలదంకి: మండల కేంద్రమైన జలదంకి లోని వీరాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆదివారం అర్చకులు వేణుగోపాలచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో భక్తులు ఆంజనేయ స్వామిని దర్శించుకుని తరించారు. మూడు రోజులపాటు పలు పూజలు జరుగుతాయి. మూడవరోజు ఎంతో వైభవంగా ప్రభుత్వం నిర్వహిస్తామని కమిటీ నిర్వాహకులు తెలిపారు . జలదంకి, కమ్మవారిపాలేం,హనుమకొండ పాలెం తదితర గ్రామాలలో ఉన్న అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నగరం వదిలి..పల్లెకు తరలి

-పెరిగిన ధరలతో పేదల ఆందోళన
-భారమవుతున్న జీవనం-బతకలేక పల్లె బాట..

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఆర్థికంగా స్థిరపడేందుకు గతంలో పల్లెలు వదిలి ప్రజలు నగరాలకు తరలి వలస బాట పట్టేవారు. ప్రస్తుత పరిస్థితులలో అందుకు భిన్నంగా నగర, పట్టణాల్లో ప్రజలు బతకలేక పల్లెల బాట పడుతున్నారు. అందుకు ప్రధాన కారణం దేశం, రాష్ట్రంలో పాలనా విధి విధానాలే కారణమని పలువురు మేధావులు వ్యక్తపరుస్తున్నారు. ముఖ్యంగా పెరిగిన ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటడంతో జీవనం కష్టతరంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. దాంతో నగర, పట్టణాలు వదిలి ప్రజలు సొంత గ్రామాల బాట పడుతు న్నారు. పల్లెల నుంచి గతంలో వ్యవసాయ కార్మికులు పట్టణాలకు వలస వచ్చి వివిధ రకాల పనులు చేసుకుంటూ జీవించేవారు. భవన నిర్మాణ కార్మికులుగా, వివిధ షాపింగ్ మాల్స్ లలో గుమస్తాలుగా, వాచ్ మెన్ లుగా, వివిధ రకాల వృత్తులలో చేరి కుటుంబాలను పోషించుకునేవాళ్లు. అప్పట్లో రోజువారి కూలి ఒకరికి సుమారు రూ.300 నుంచి రూ.400 వరకు వచ్చినప్పటికీ వలస కార్మికులకు ఆ నగదు కుటుంబ పోషణకు కొంత ఖర్చుకాగ, మిగిలిన నగదు దాచుకునే వారని సమాచారం. దాచుకున్న నగదుతో కార్మికులు నగర, పట్టణాలలో స్థిర నివాసాలు కొనుగోలు చేసి ఆనందంగా జీవించేవారు. అలా పల్లెల నుంచి నగర, పట్టణాలలో కార్మికులు స్థిరపడే వారిని సమాచారం. ఈ క్రమంలో కాలక్రమేన పాలనా విధి విధానాలలో మార్పుల కారణంగా పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, బట్టలు, గృహోపకరణాలు, ముఖ్యంగా నిత్యవసర సరుకులు ధరలు సుమారు 95 శాతం పెరిగి, అందని రీతిలో ఆకాశాన్నంటాయి. పెరిగిన ధరల కారణంగా పేద, మధ్య తరగతి ప్రజలు జీవనమే కష్టతరంగా మారింది. మధ్యతరగతి ప్రజలు సుమారు 95 శాతం మంది వారి పిల్లలను గతంలో ప్రైవేటు స్కూళ్లలో చదివించేవారు. ప్రస్తుతం మధ్య తరగతి ప్రజల పిల్లలను పలు ప్రైవేట్ స్కూళ్లలో చదివించాలంటే వేలు, లక్షల రూపాయలను వెచ్చించాల్సి ఉంది. అలా వేల, లక్షలను ఖర్చుచేసి తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లలో చదివించలేక పోతున్నామని మధ్యతరగతి ప్రజలు వాపోతున్నారు. నలుగురు ఉండే కుటుంబంలో ప్రతినిత్యం నిత్యవసర సరుకులైన బియ్యం, ఉప్పు, పప్పులు, కూరగాయలు, వంట సరుకులు, తదితర ఖర్చులు రోజుకు సుమారు రూ.500 ఖర్చవుతుందని సమాచారం. ఈ లెక్కన ఒక కుటుంబానికి నెలకు రూ.15000లు ఖర్చు పెట్టాల్సి ఉంది. ఇవికాక అనారోగ్యాల బారిన పడితే వైద్య ఖర్చులకు అదనంగా నగదు వెచ్చించాల్సి ఉంది. అలాగే పండుగలకు ఖర్చుల కోసం, నూతన బట్టలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కుటుంబ పెద్ద సంపాదిస్తే భార్య, పిల్లలు జీవించాల్సి ఉంది. దాంతో కుటుంబ పోషణ కష్టతరంగా మారుతున్నాయి. ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, కర్ణాటక తదితర రాష్ట్రాలలో ఒక కుటుంబంలో4,5, మంది వ్యక్తులు ఉంటే వారందరూ నిత్యం ఏదో ఒక పనులకు వెళ్లి సంపాదిస్తుంటారని సమాచారం. అందుకు భిన్నంగా మన రాష్ట్రంలో ఒక కుటుంబంలో ఒకరు సంపాదిస్తే నలుగురు జీవించాల్సి ఉందని సమాచారం. ఒక నెలలో పనులు లేకపోతే కుటుంబ పోషణకై నగదు వడ్డీలకు తెచ్చి జీవించాల్సిన దుస్థితి ప్రస్తుత పరిస్థితుల్లో ఏర్పడిందని సమాచారం. దాంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ప్రతినిత్యం ఆందోళనగానే జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజలు నగర, పట్టణాలలో జీవించలేక, నిత్యవసర ధరలు తక్కువగా ఉంటాయని మళ్లీ పల్లె బాట పడుతున్నారు. పాలనా విధి, విధానాల కారణంగా పట్టణాలలో సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవనం కష్టతరంగా మారిందని విమర్శలున్నాయి.

జీవనం కష్టతరంగా మారింది..

పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యవసర ధరలు తగ్గించాలి. ధరలు పెరగడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవనం కష్టత రంగా మారింది. పెరిగిన ధరలను నియం త్రించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

- మేదా శ్రీనివాసులు, దుస్తుల వ్యాపారి

అధిక ధరలతో పల్లెబాట..

పెరిగిన నిత్యవసర ధరల కారణంగా కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఒకరోజు పని ఉంటే,రెండు రోజులు పనులు ఉండడం లేదు. తెలిసిన వాళ్ళ దగ్గర అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. అధిక ధరలతో నగరంలో జీవించలేక పల్లెబాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ధరలను నియంత్రించాలి.

- వేలూరు రాజా, స్వర్ణకారుడు.

డయల్ యువర్ కమిషనర్..
స్పందన వేదికను సద్వినియోగం చేసుకోవాలి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఆకాంక్షించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం ఎ.పి.జె అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో జరిగే స్పందన వేదికలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమంలో భాగంగా ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు 0861-2355678 నెంబరుకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. కార్యాలయంలో కమిషనర్‌ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు.

యువగళంలో ఆనం వెంకటరమణారెడ్డి

విశాలాంధ్ర - నెల్లూరు: ఆనం వెంకటర మణారెడ్డి నారా లోకేష్ బాబు యువగళం పాద యాత్ర లో పాల్గొన్నారు. ఆయన వెంట మాజీ గ్రంథాల య చైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు, మాజీ ఎంపీపీ మనుబోలు సికిందర్ రెడ్డి పా ల్గొన్నారు.

ఘనంగా టిడిపి సీనియర్ నేత జలదంకి సుధాకర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: నెల్లూరు నగరంలోని పద్మావతి సెంటర్ లో టిడిపి మీడియా జిల్లా కో-ఆర్డినేటర్ జలదంకి సుధాకర్ జన్మదిన వేడుకలను శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా టిడిపి జిల్లా అధ్యక్షు దు అబ్దుల్ అజీజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. భారీ ఎత్తున బాణసంచా కాల్చారు. అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ జలదంకి సుధాకర్ ఆయురారో గ్యాలతో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షిం చారు. గత 30 ఏళ్లుగా పార్టీ గడ్డు పరిస్థితుల్లో ఉన్న రోజుల్లో కూడా జలదంకి సుధాకర్ పార్టీని నమ్ముకొని నిరంతరం పనిచేస్తున్నారని ఆయన ప్రశం సించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు రాజా నాయుడు, మన్యం పెంచల నాయుడు.సాబీర్ ఖాన్, హయత్ బాబా, కనుపర్తి గంగాధర్, రఘు రామయ్య, మాతంగి కృష్ణ, అబిదా సుల్తానా, చల్లా భాస్కర్ పెంచలయ్య, కుంచనపల్లి శివకుమార్ పూడి ఆనంద్ పలు గ్రామా నేతలు పాల్గొన్నారు.

హనుమాన్ జన్మదిన ఉత్సవంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర- నెల్లూరు సిటీ: హనుమాన్ జన్మదినం సందర్భంగా నగరంలోని రాయాజి వీధిలోని ఆంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహించిన హనుమాన్ జన్మదిన ఉత్సవ కార్యక్రమంలో నగర ఎమ్మెల్యే డాక్టర్ పి అనీల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయంలో నూతన ఒంటె వాహనం, మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆలయాలని ఎంతో అభివృద్ధి చేశారని ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలకు ఉండాలని కోరుతున్నా నన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నీలి రాఘవరావు, వేలూరు మహేష్, ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ సూరిశెట్టి ఉమా సురేంద్ర, ఆఫ్కాఫ్ చైర్మన్ కొండూరు అనీల్ బాబు, ఏపీ ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొణిదల సుధీర్, వైసిపి నాయకులు సూరిశెట్టి నరేంద్ర పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-ముత్తుకూరు: హను మజయంతి సందర్భం గా మండలం లోని పలు హనుమాన్ ఆల యాలలో వైభ వం గా భక్తి శ్రద్ధలతో ఆదివా రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మ దేవం లోని ఆంజ నే య స్వామి ఆలయంలో స్వామివారికి ఆకు పూజ, అభిషేకం, భజన, కోలాటం వంటి సాంస్కృతి కార్యక్రమాలను కూడా నిర్వహిం చారు. ఆలయ కమిటీ సభ్యులు కుండ సందీప్ రెడ్డి, కట్ట సుబ్రహ్మణ్యం ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు ఈ ప్రత్యేక పూజ కార్యక్రమానికి వైసీపీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. అత్యంత తోపు, బండ్లపాలెం, ముత్తుకూరు కృష్ణపట్నం గ్రామాల్లో ఉన్న ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం నిర్వహించారు.

విశాలాంధ్ర- నెల్లూరు: వరికుంట పాడు మండలంలోని పలు గ్రామాల్లో హను మాన్ జయం తి వేడు కలు ఘనం గా జరిగా యి. విరువూరు గ్రామ సరిహద్దులలో ఉన్న నాయ కుని దేవస్థా నం లో స్వామి వారికి వేకువ జాము నుంచే ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. మండల పరిధిలోని పల్లి గ్రామాల నుంచి సుమారు 3వేలకు మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసా దాలు స్వీకరించారు. భక్తులందరికీ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో హనుమజ్జయంతి వేడుకలు

విశాలాంధ్ర -అనుమస ముద్రం పేట: మండలంలో పలు గ్రామాల్లో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయా లు వద్ద హనుమజ్జయంతి వేడుక లు ఘనంగా నిర్వ హించారు. ఉదయం నుంచి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వ హిం చారు. మధ్యాహ్నం గ్రామంలో ప్రత్యేక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అభిషే కాలు చేసి పూలతో అలంక రించి ఉత్సవాలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున ఉత్సవాల్లో పాల్గొని స్వామివారికి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

విశాలాంధ్ర -కలువాయి : కలువాయి మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం హను మాన్ జయంతి వేడుక లను ఘనంగా నిర్వహిం చారు. స్వామివారికి అభిషే కాలు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆంజనేయ స్వామికి కాయ కర్పూరాలు సమర్పించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భం గా స్వామివారికి వివిధ రకాల అభిషేకాలు, అర్చన లు, పూ జా కార్యక్రమాలు నిర్వహించారు.

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మేజర్ పంచాయతీలోని మద్దు ల మడుగు సమీపంలో వెలసిన మహావిష్ణువు అయ్యప్ప స్వామి ఆల యం ప్రాంగణం లోని అభయాంజనే య స్వామి జయంతి సం ద ర్భంగా పూజలు జరుగుతుండగా విగ్ర హం వద్ద విచిత్రం చోటు చేసు కుంది. హనుమజ్జయంతి సందర్భంగా స్థానిక మద్దెల మడుగు సెంటర్ వద్దగల 30 అడుగుల ఎత్తైన అభయాంజనే య స్వామి వద్ద పూజలు చేస్తు న్న సమయంలో సాక్షాత్తు హనుమంత స్వరూపంగా చెప్పుకొనే ఓ వానరం సీనియర్ రిపోర్టర్ గంగిశెట్టి వంశీకృష్ణ వద్దకు వచ్చి కూర్చొని కాసేపు ముచ్చటించినట్లు ఉండి తన ఆశీర్వాదాలు అందిస్తున్నట్లు కూర్చొంది. అక్కడ వున్న భక్తులు ఆ వానరం చేష్టలను చూసి ఆశ్చర్యచకి తుల య్యారు. తమ సెల్ ఫోన్ లో ఈ విచిత్ర ఘటనను చిత్రీకరించారు.

వైసిపిలో 26 టిడిపి కుటుంబాలు చేరిక

- పాలన బాగుందనే చేరిక

విశాలాంధ్ర -మనుబోలు: ఎప్పటినుంచో టిడిపిలో వుంటున్నా సరైన గుర్తింపు లేక పోవడంతో 26 గిరిజన దళిత కుటుంబాలు వైసిపి తీర్థం పుచ్చుకున్నాయి. పాలన బాగుండటం, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి తాము పార్టీలో చేరామని వారు అంటున్నారు. మనుబోలు మండల కేంద్రంలోని చంద్రమౌళి నగర్ గిరిజన కాలనీ లోను, సంజీవయ్య నగర్ కాలనీ లోను మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి వైసిపి సీనియర్ నాయకులు దువ్వూరు సుధాకరరెడ్డి అధికార ప్రతినిధి దాసరి మహేంద్ర వర్మలు గిరిజనులకు, దళితులకు పార్టీ సిద్ధాంతాలను, పాలన గురించి పొందుతున్న సంక్షేమ పథకాలు తెలిపారు. తమ పార్టీలో చేరితే అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీ లో చేరేలా కృషి చేశారు. దీంతో 15 గిరిజన కుటుంబాలు,11 దళిత కుటుంబాల వారు మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఎప్పటి నుండో టిడిపిలో వుంటున్నా సరైన గుర్తింపు లేదని, మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేదల పట్ల చూపుతున్న దయాగుణం, ఆయన పని తీరు చూచి పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్, గిద్దంటి రమణయ్య ఉన్నారు.

కావలి డిఎస్పీపై వెంటనే చర్యలు తీసుకోవాలి

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా కావలిలో సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా కావలి వైసీపీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అవినీతి పై నిరసన తెలిపేందుకు వచ్చిన బీజేపీ నేతలపై పోలీసులు చాలా దుర్మార్గంగా వ్యవహరించారని, మొగరాల సురేష్ తలను డీఎస్పీ వెంకటరమణ తన రెండు కాళ్ల మధ్యన నొక్కి చాలా దుర్మార్గంగా వ్యవహరించారని, రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా? అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉందా లేదా? రాజారెడ్డి నిరంకుశ వ్యవస్థలో ఉన్నామా? అన్నారు. కావలి డీఎస్పీ వెంకటరమణ బీజేపీ నేతలపై వ్యవహరించిన తీరు ముమ్మాటికీ మానవ హక్కు ఉల్లంఘన అని,ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్ష పార్టీలతో పాటు ప్రతి పౌరుడికి నిరసన తెలిపే హక్కు ఉంటుంది, అలాంటి హక్కును జగన్ రెడ్డి ప్రభుత్వంలో పోలీసులు కాలరాస్తున్నారన్నారు. బ్రిటిష్ పాలనలో కూడా అప్పటి పోలీసులు ఈ విధంగా వ్యవహరించి ఉండరన్నారు. బీజేపీ నేతలపై అనుచితంగా వ్యవహరించిన డీఎస్పీ వెంకటరమణ పై వెంటనే డీజీపీ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

అనిల్ ను మళ్లీ గెలిపించుకునే బాధ్యత నీది..

- బాబాయ్, అబ్బాయిని కలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి
- నెల్లూరులో కలిసికట్టుగా మరింత బలంగా పనిచేయాలని సూచన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగర నియోజకవర్గంలో మాజీ మంత్రి, నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ను మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిపించుకునే బాధ్యతలో మరింత క్రియాశీలకంగా పని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైసిపి నేత రూప్ కుమార్ యాదవ్ కు సూచించారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా మాజీ మంత్రి నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ చేతిని బాబాయ్ రూప్ కుమార్ యాదవ్ కు అందించి కరచాలనం చేయించారు. ఇద్దరు ఒకటిగా పని చేయాలని సూచించారు. అన్ని తాను చూసుకుంటానని నెల్లూరు నగరంలో వైసీపీ మరోసారి విజయ భేరి మోగించాలన్నారు. స్వయంగా ఆయన బాబాయి, అబ్బాయి చేతులను కలిపారు.

వేసవి శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - నెల్లూరు : ఉలవపాడు శాఖా గ్రంథా లయంలో మొత్తం 42 మంది విద్యార్థులు హాజరయ్యా రు. వీరి తో ముందుగా పుస్తకాలు చదివించి, భారత, రామా యణాలపై అవగాహన కలిగించి వారితో కథలు చెప్పించారు. అనంతరం ఈ వారంలో ప్రతి రోజూ విద్య పట్ల అవగాహన కలిగించిన అనం తరం చివర గంట సమయంలో వారిలో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీసే దానిలో భాగంగా వారికి ఇష్టమైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందులో గెలుపొందిన విజేతలకు మొత్తం 110 బహుమతులు దేవరపల్లి వెంకట కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమార్తె సుచరిత రెడ్డి అందజేశారు. గ్రామం మధ్యలో గ్రంథాలయ భవనం ఇచ్చి ప్రతి సంవత్సరం ఇలా పిల్లల కు బహుమతులు ఇచ్చి వారిని ఎంకరేజ్ చేస్తున్నారని, ఆమె సామాజిక సేవలు ఉలవపాడు గ్రామ ప్రజలు ఎన్నటికీ మరువలేరని ఆమెకు గ్రంథపాలకుడు డి.కోటేశ్వర రావు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-ముత్తుకూరు: హనుమ జయంతి సందర్భం గా మండలంలోని పలు హనుమాన్ ఆలయాలలో వైభవం గా భక్తిశ్రద్ధలతో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వ హిం చారు. బ్రహ్మదేవంలోని ఆంజనే య స్వామి ఆలయంలో స్వామికి ఆకు పూజ, అభిషేకం, భజన, కోలా టం వంటి సాంస్కృతి కార్యక్రమాలు నిర్వ హించారు. ఆలయ కమిటీ సభ్యులు కుండ సందీప్ రెడ్డి, కట్ట సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు ఈ ప్రత్యేక పూజ కార్యక్రమానికి వైసీపీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. అత్యంత తోపు, బండ్లపాలెం, ముత్తుకూరు కృష్ణపట్నం గ్రామాల్లో ఉన్న ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం నిర్వహించారు.

సమాజంలో గౌరవప్రదమైంది న్యాయవాద వృత్తి

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: సమాజంలో న్యాయవాద వృత్తి గౌరవప్రద మైందని ఎస్సీ ఎస్టీ కోర్ట్ ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ జగదీష్ పేర్కొన్నారు. నెల్లూరు పొదలకూరు రోడ్డు లోని లిటిల్ బర్డ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏపీ బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మోడల్ లా సెట్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు సంబం ధించిన ప్రశ్నాపత్రాన్ని జగదీష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ న్యాయవిద్యపై అవగాహన పెంచుకొని న్యాయవాద వృత్తిలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని లా సెట్ పరీక్షార్థులకు పిలుపు నిచ్చారు. అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క శీనయ్య సాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కల నాగరాజు యాదవ్, జిల్లా అధ్యక్షుడు ప్రసాదరావు మాట్లాడుతూ నెల్లూరు తో పాటు రాష్ట్రవ్యాప్తంగా కర్నూలు, అనంతపురం, తిరుపతి, శ్రీకాకుళం, గుంటూరు జిల్లాల్లో కూడా మోడల్ లా సెట్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఇర్ల వెంకట రమణయ్య, ట్రెజరర్ అన్వర్ బాషా, న్యాయవాదులు వెంకటేశ్వర్లు, భాస్కరరావు పాల్గొన్నారు.